14

# సిలువయొద్ద ఉన్న ప్రజలు

## మత్తయి 27; మార్కు 15;

## లూకా 23; యోహాను 19

*“ఆయన తల్లియు, ఆయన తల్లి సహోదరియు, క్లోపా భార్యయైన మరియయు, మగ్దలేనే మరియయు యేసు సిలువయొద్ద నిలుచుండిరి” (యోహాను 19:25).*

బైబిలును భక్తితోను మరియు చిత్తశుద్ధితోను చదువుము. ముక్కలన్నిటిని ఒక్కటిగా కూర్చి మరియు దైవికమైన ఘటనను వివరించు సంపూర్ణ చిత్రాన్ని చూడు. సిద్ధపడుము, నీ హృదయములో ముందుగా తీర్మానించుకొన్న ఆలోచనలన్నిటిని శుభ్రపరచుకో! నీవు ఏమి నమ్మవలెనో దేవునిని చెప్పనివ్వు. బైబిలు ఏమి చెప్పలేదో దానిని చెప్పుటకు ప్రయత్నించకు.

బైబిలు వ్యక్తుల గురించి చేసే మన తీర్మానాలు మన విషయమై చేయు తీర్మానాలులాంటివే! వారొక్కరిలో మనలను చూడగలము. సిలువ యొద్ద ఉన్న ప్రజలనుండి గొప్ప బోధలు వచ్చినవని కనుగొనగలము. సమానముగా, సిలువ దగ్గర *లేని* వారినుండి కూడా గొప్ప బోధలు వచ్చినవి. నీ కళ్ళు పూర్తిగా తెరచుకొని ఉండు. దేవుడు అడగనటువంటి ప్రశ్నలకు సమాధానముల కంటే సమాధానములు చెప్పబడని ప్రశ్నలు అపాయకరమైనవి కావు.

### అక్కడ హాజరు కాని కొందరు

*యూదా.* యూదా సిలువ దగ్గర లేడు. మనుష్యుల కథలన్నిటిలో అతని కథ ఘోరమైనది! మనుష్యునివలే దేవుడు ఆలోచించడు లేదా నటించడు. యూదా కంటె ఎక్కువగా దీనిని ఎవరు ప్రదర్శించలేరు. అతని పేరు మనకు వెన్నెముకలో పైనుండి మరియు క్రిందివరకు వణకు పుట్టించును.

దేవుడు యూదాను తిరస్కరించాడని మరియు అందువలన అతను యేసును పట్టించాడని కొంతమంది సూచించుదురు. ఇది దేవుని అప్రతిష్ఠపాలుచేయును. దేవుడు ప్రజలను దుర్వినియోగం చేయలేదు లేదా దూషించలేదు. ఈ కథను గూర్చి ఇటీవల అనువాదకులు యూదాకు ఒక కారణాన్ని తగిలించారు! “అతను ఏమి చేసాడో అది అతను చేసాడు ఎందువలనంటే అతని మనస్సులో ఒక గొప్ప కారణముంది,” అని వారు చెప్పుదురు. ఇది కానేరదు! యేసు యూదాను ఎన్నుకొన్నాడు, యూదా యేసును ఎన్నుకొన్నాడు, మరియు అప్పుడు యూదా యేసును పట్టించుటకు ఎన్నుకొన్నాడు.

యూదా ఆయనను సమీపించి మరియు ఆయనను ముద్దుపెట్టుకొనుటకు యేసు అనుమతించాడు (లూకా 22:47, 48). సంకెళ్ళు వేసే సమయమంతటిలో, అనేక ప్రత్యేక మార్గాల్లో యేసు చెప్పుచూ ఉన్నాడు, “ఇది చేయవద్దు – పరుగెత్తు, యూదా పరుగెత్తు.”

ముగింపునకు వస్తే, దీనినుండి యూదా విజయవంతమైన ఒక మోసగాడని మనకు అర్థమగును. అతను ఏమి చేయబోవుచున్నాడో అది మిగిలిన పదకొండుమంది అపొస్తలులు అర్థము చేసుకొనియున్నట్లైతే వారు అతనిని ఆపి ఉండేవారు. అతని వెలుపలి రూపము ద్వారా అతని హృదయము వారికి తెలియలేదు. అతనికి కొమ్ములు లేక కిక్కిరిసేట్టు లేవు. యూదా తన హృదయములోనికి అపవాది ప్రవేశించుటకు అంగీకరించాడని యేసుకు తెలుసు మరియు “నాశన పుత్రుడు” అని ఆయన అతనిని పిలిచాడు (యోహాను 17:12). యూదా, నమ్మకమైన కోశాధికారి, వంకరైన వ్యక్తి మరియు అపొస్తులుల యొక్క డబ్బు సంచి ఉంచి దొంగిలించినవాడు అని యోహాను 12:4–6 చెప్పుచున్నది.

సాతాను యూదాలో “ప్రవేశించెను” (లూకా 22:3; యోహాను 13:27). దేవుని కొరకు చేయబడిన ఒక మనుష్యుడు, దానిని అనుమతించినట్లైతే, సాతాను చేత ఉపయోగించబడును. అతని యొక్క భయంకర క్రియను “చేయుటకు” (యోహాను 13:26–30) అపవాది వైపు వెళ్ళునప్పుడు యేసు “త్వరగా చేయుమని” యూదాతో చెప్పాడు. ఒక అపొస్తలుడుగా, తన బోధకుని యెడల విశ్వాసము లేనివాడైయున్నాడు. అతను కొన్ని డాలర్లకోసం మాత్రమే యేసును పట్టించాడు.

కొద్ది మంది మనుష్యులు యూదావలె ఆశీర్వదింపబడుదురు. అతను యేసుతో కూడా మూడు సంవత్సరములు ఉన్నాడు. అతడు ప్రత్యేక అవకాశములు పొందాడు, అయినప్పటికి వాటినుండి మేలు పొందలేక విఫలమైనాడు. అతను నేర్చుకోలేక పోయాడు; అతను పొరపాటును అంగీకరించలేక పోయాడు; అతను మారుమనస్సు పొందలేక పోయాడు. మొండిగా ఉండుటకు, యూదా యేసు యొక్క కృపను అంగీకరించలేదు. గర్వించినందుకు యూదా బాధపడ్డాడు, కాని కృప ద్వారా మారుమనస్సు పొందలేదు.

ఏ మనుష్యుడు యూదావలె ఎప్పుడు హెచ్చరింపబడలేదు. అప్పగించుటకు నెలలముందు, “నేను మిమ్ములను పండ్రెండుగురిని ఏర్పరచుకొనలేదా, మీలో ఒకడు సాతానా?” అని యేసు చెప్పాడు (యోహాను 6:70). బహుశ యూదా తాను క్షమింపబడుననుకొనియుంటాడు, కాని అతను మరలా ఒక అపొస్తలుడుగా ఉండుటకు అక్కడ అవకాశమే లేదు. “నా సహోదరులు నన్నెప్పటికి క్షమించరు మరియు దీని తర్వాత నన్ను అంగీకరించరు,” అని అతను తనకు తానే చెప్పుకొనియుంటాడు. యూదా మరణము కంటే జీవించుటకు బయపడ్డాడు. అతను ఆత్మహత్య చేసుకొన్నాడు – తాత్కాలిక సమస్యకు ఒక శాశ్వతమైన పరిష్కారము. ఆయనకు దగ్గరగా ఉన్నవారిని యేసు రక్షింపలేక పోయినట్లైతే, మనము చేయగలమా?

*మిగిలిన అపొస్తలులు.* పండ్రెండుమందిలో పదకొండుమంది అపొస్తలులు

సిలువ దగ్గర కనబడరు. యూదా తనను తానే చంపుకొన్నాడు, మరియు పదిమంది కనిపించలేదు. యోహాను మాత్రమే చాలా దూరంనుంచి వెళ్ళాడు ... మరియు అయినప్పటికి, అతను సిలువయొద్ద ఏదైనను చెప్పినట్లు మనకు వివరములు లేవు. యేసు శ్రేష్ఠమైనదానికి యోగ్యుడు! మనం శ్రేష్ఠమైన దానిని చేసియున్నామా?

వారు సిలువ దగ్గర కనబడక పోయినప్పటికి, యేసు క్షమించాడు మరియు అపొస్తలులను ఉపయోగించాడు. ఇది మనకును నిరీక్షణ నిచ్చును! అపొస్తలులు మెల్లగా పారిపోయారు (మత్తయి 26:56; మార్కు 14:50; చూడు జెకర్యా 13:7). దేవుడు ఏమి చేయుచున్నాడో ఆయనకు తెలియునని విశ్వాసం నమ్ముతుంది! అపొస్తలులకు సిలువ చాలా ఎక్కువై యుండెనా? బాధ మరియు వేదన వారిని లోబరచుకొన్నదా? యేసు భరించిన శ్రమలను బైబిలు నొక్కి చెప్పలేదు. అది రక్తము యొక్క విలువను మన రక్షణకొరకు మరణమును, మరియు పునరుత్థానమును నొక్కి చెప్పుచున్నది.

*మరియ, మార్త, మరియు లాజరు.* ఈ ముగ్గురు సిలువ దగ్గర ఉన్నట్లుగాను, సమాధి యొద్ద లేదా మేడగదిలోను ఉన్నారని ప్రత్యేకముగా పేర్కొనబడలేదు (చూడు, ఉదాహరణకు, మత్తయి 27:55, 56, 61; మార్కు 15:40, 47; లూకా 23:49, 55; 24:10; యోహాను 19:25; అపొస్తలుల కార్యములు 1:13, 14). వారు అపొస్తలుల కార్యములలోను లేదా పత్రికల్లోను[1] పేర్కొనబడలేదు. యేసు తన చివరి దినములను ఎవరితో గడిపాడో ఆ ప్రజలే వీరు, ఆయన వారిని ప్రేమించాడు (యోహాను 11:5).

చాలాసార్లు, నీవు ప్రేమించే వారిమీద చాలా తక్కువ ప్రభావము నీకు ఉండును మరియు నీవు ఆరాధించే వారియెడల ఎక్కువ ప్రభావముండును. వారు ముగ్గురు అప్పటికే చాలా ఎక్కువగా గాయపర్చబడియున్నారా (యోహాను 11:1–44)? లాజరు యొక్క పునరుత్థానము యేసును సిలువ వేసే ప్రమాదకర స్థితిని తెలుపునట్లు లిఖించబడియున్నది. సిలువ పాదముల దగ్గర వారు నిలిచియున్నట్లైతే వారి జీవితములు అపాయములో ఉండునని ఆలోచించినారా? యేసుతో నిలిచి యుండడము వారికి చాలా ప్రమాదకరమైనదా?

*ఇతరులు.* యేసు యొక్క శరీర సంబంధమైన అన్నదమ్ములు అక్కడ ఉన్నారా? వారు అపొస్తలుల కార్యములు 1లోని మేడగదిలో ఉన్నారు, కాని వారి తల్లి ప్రక్కన సిలువ దగ్గర లేరు. యోహాను అక్కడ నిలబడి ఉన్నాడు, కాని వారు లేరు (యోహాను 19:25–27).

బరబ్బ అక్కడ ఉన్నాడా? మనము అతనిని ఒక తీవ్రవాది అని పిలువవచ్చు (మార్కు 15:7; లూకా 23:18, 19). యేసుకు బదులుగా బరబ్బను విడుదల చేయుమని యూదులు ఎన్నుకొన్నప్పుడు పిలాతు ఆశ్చర్యపోయాడు (మత్తయి 27:15–23; మార్కు 15:6–14; లూకా 23:17–23). బరబ్బ ఏమి చేసి ఉంటాడని నీవు అనుకొంటున్నావు?

యేసు స్వస్థపరచిన చాలా మంది ప్రజలను గూర్చి ఏమిటి? వారు అక్కడ ఉన్నారా? వారు కలవరపెట్టబడ్డారా లేక హాజరగుటకు చాలా సిగ్గుపడ్డారా?

## హాజరైన కొందరు

*కురేనీయుడైన సీమోను.* యేసు యొక్క మానవత్వము ఓడిపోయినప్పుడు, సీమోను అక్కడ ఉన్నాడు. యేసు తన సిలువను ముందుకు మోయలేకున్నాడు. గొల్గొతా వైపు సాగుచున్న ఊరేగింపు ఆటంకపరచబడినది (మత్తయి 27:32; మార్కు 15:21; లూకా 23:26).

మనము సాధారణంగా ఆటంకములను తప్పించుకొనుటకు ప్రయత్నిస్తుంటాం. కొన్ని బాధలు కలిగించేవిగా ఉండును. “ఈ ఆటంకము తర్వాత, తిరిగి జీవించగలము” అని మనము తరచుగా ఆలోచిస్తాం, కాదు, కాదు, కాదు! జీవితము ఆటంకములతో కూడినది. క్రీస్తు జీవితంలోని అనేక ఆటంకములను గూర్చి సువార్తలు మనకు చెప్పుచున్నవి. ఈ సందర్భమునందు, సీమోను యొక్క జీవితము కూడా ఆటంకపరచబడింది.

సీమోనుకు యేసు యొక్క సిలువను మోయుమని చెప్పబడింది. దేవుని యొక్క అనుగ్రహము ఇక్కడుంది! ఈ మనుష్యుడు జీవితములో ఒక్కసారి మతపరమైన యాత్రలో అనేక వందలమైళ్ళ దూరము ప్రయాణించాడు. ఒక ఖైదీ యొక్క సిలువ మోయుటకు అతనిని లాగుకొన్నారు.

మార్కు అనే ఒక ఆసక్తిగలిగిన అదనపు సమాచారమిచ్చే పదమునందు అసక్తి కలిగియున్నాడు. సీమోను, అతను చెప్పాడు, అలెక్సంద్రునకును మరియు రూపునకును తండ్రి (మార్కు 15:21). పౌలు రోమీయులకు 16:13లో చెప్పిన రూపునకు తండ్రి అయి ఉండవచ్చును, కాని మనకు ఖచ్చితంగా తెలియదు.

రెండువేల సంవత్సరముల తర్వాత ఈ రోజు అతను తెలియబడునని సీమోనుకు ఆలోచన లేదు. అతని ఆలోచనలు ఏమైయున్నను మరియు ఉద్దేశాలేమైనా, అతని పేరు ఎప్పటికి బైబిలులో మరియు చరిత్రలో నిలచిపోవును. నిస్సహాయంగా యేసు నిలచినప్పుడు సీమోను సిలువ మోయుచున్నందుకు మనము ఒక కృతజ్ఞతను ఋణపడియున్నాం. సీమోను మోసిన సిలువయొక్క భాగము అడ్డముగా ఉన్న కొయ్య (క్రాస్‌బార్). సీమోను, నీకు కృతజ్ఞతలు. దేవుడు తన కుమారునికి సహకరించిన వారినందరిని ఎల్లప్పుడు ఆశీర్వదించును.

*స్త్రీలు.* సానుభూతితో హృదయంలో దుఃఖించే స్త్రీలు (లూకా 23:27-31). యేసు గొల్గొతా మార్గము వెళ్ళుచున్నప్పుడు ఆయన కొరకు ఏడ్చారు. యేసు వారికి భయం కలిగించే ప్రత్యక్షతనిచ్చాడు. వారు త్వరలో వారి కొరకు ఏడ్చారు. యెరూషలేము యేసును సిలువవేసింది, కాని దేవుడు యెరూషలేమును రోమా వీరులవలన నాశనమగుటకు అనుమతించబోతాడు (క్రీ.శ. 67-70.).

ఆ స్త్రీలు అక్కడ ఉన్నారు. వారు పరిగెత్తి పారిపోలేదు. వారు జాగ్రత్త తీసుకొన్నారు. వారు చాలా లోతైన ఆలోచనలతో మరియు భావాలతో చూస్తున్నారు. తర్వాత, స్త్రీలు యేసును సమాధి చేయుటలో సహాయపడ్డారు మరియు ఆయన సమాధిని గమనించిరి (మత్తయి 27:55-61; మార్కు 15:40-47; లూకా 23:49-56). యేసును ప్రేమించే మంచి స్త్రీలను దేవుడు దీవించును గాక!

మరియ, యేసు తల్లి, సిలువ ప్రక్కన విచారముతో నిలుచూనియున్నది. ఆమె అక్కడ ఉన్నందులకు మనము ఆశ్చర్యపడము. ప్రజలందరిలో, ఏదియేమైనా సరే, నీతోపాటు ఎవరుంటారు? నీ తల్లి! పేతురులాంటి స్నేహితులు తిరస్కరించారు మరియు చెదిరిపోయారు, కాని మంచి తల్లులు ఎల్లప్పుడు అక్కడ ఉందురు! యేసు తన సిలువను విడిచిపెట్టలేదు; మరియ తన కుమారుని విడిచిపెట్టలేదు. ఆయన ఏమి చేస్తున్నాడో ఆమెకు పూర్తిగా అర్థం కాలేదు, కాని ఆమె సిలువ పాదముల దగ్గర ఉన్నది.

ప్రతి యూదా బాలిక మెస్సీయ్యకు తల్లిగా ఉండాలని ప్రార్థన చేసింది. దేవుడు, తన కుమారుని పుట్టించుటకు మరియ పోషించుటకు ఎన్నుకొన్నప్పుడు మరియ భయముతోవణికి ఉంటుంది (లూకా 1:26–38). ఆమె సవాళ్ళచేత బెదిరించబడి ఉంటుంది. అయనే దేవునియొక్క అద్వితీయ కుమారుడు! ఆయనను పోషించి పెంచుట అనేది ఎలాంటిది? మరియ యేసుని తల్లిగా ఉండుటకు ఒక అద్భుతమైన వెలను చెల్లించింది. సీమోను, ప్రవక్త, "నీ హృదయములోనికి ఒక ఖడ్గము దూసికొనిపోవును' ' (లూకా 2:35) అని చెప్పాడు. మరియ ఎలాంటి అనుభూతి చెందియుంటుందో ఒక తల్లి మాత్రమే ఊహించుటకు ప్రారంభించును. మరియ యేసును పెంచుటకు ప్రేమతో వెల చెల్లించింది. శిష్యత్వానికి కూడా అలాగే తగులబడివుంది. మనము కూడా, వెల చెల్లించుటకు ఇష్టపడవలెను.

గృహమునందు క్రీస్తుతో కూడా జీవించుట దేనివలె ఉండునో దూరంగా ఉండి మనం అవగాహనచేసుకోగలమా? ఆయన మానవత్వము కంటే ఆయన దేవత్వమును అర్థము చేసుకోవడము సులువైనది. మనుష్య రీతిగా మాట్లాడవచ్చును, యేసు ఒక "A" విద్యార్థిగా, ఒక గొప్ప ఆటగాడుగా, యౌవ్వనులు ఓటువేసే "మిక్కిలి విజయము పొందువాడుగా" మనము అనుకొనియుండవచ్చు. "ఈ బిడ్డ ఏలాంటివాడగునో' ' (లూకా 1:66 చూడు) అని మరియ ఆశ్చర్యపడి ఉంటుంది. ఆయనను పెంచి పోషించుటలో ఆమె ఎలాంటి అనుభవము పొందింది!

ఇక్కడ పాఠం ఏమి? ఆత్మ విషయములలో, భౌతికమైన కుటుంబము లెక్కించబడదు. దేవుడు పక్షిపాతి కాదు (అపొస్తలుల కార్యములు 10:34). యేసు యొక్క కుటుంబం కొరకు ఘనస్వాగతాలు అక్కడ ఏమి లేవు. మరియ, యేసు సోదరులు, మరియు, ఆయన సోదరీలు అందరు చేసినట్లే సువార్తకు లోబడియుండవలయును! అందరు చేసినట్లుగా వారు క్రీస్తు అనుచరులుగా మారాలి, మరియు వారు అలా మారినారు. మొదటి సారి సువార్త ప్రసంగించకముందు జరిగిన ప్రార్థన సమయములో వారు హాజరైయున్నారు (అపొస్తలుల కార్యములు 1:13, 14). యోసేపు, దత్తతకు తీసుకొన్న తండ్రి, ఏమి చేయాలని అడగబడ్డాడో దానిని చేయుటలో నమ్మకంగలవాడు. మరియ తన కుమారునికి మరియు తర్వాత, ఆయన సంఘమునకు నమ్మకముగా ఉండినది.

మరియ, ఈ రోజు హృదయములో, తొలగించబడినది లేదా దైవసమానంగా ఆరాధించబడుచున్నది. రెండు ఆలోచనలు తప్పు. దైవికమైన స్థానమును ఆమె పొందలేదు, కాని ఆమె గొప్పగా ఆశీర్వదించబడింది (లూకా 11:27, 28 చూడు): ఆమె కుమారుడు ఆమె రక్షకుడుగా మారాడు! (అపొస్తలుల కార్యములు 1:14.)

అపొస్తులుల కార్యములు అనే రచన తర్వాత, మరియ లేఖనములలో ప్రస్తావించబడలేదు.

యేసును ప్రేమించే ఇతర స్త్రీలు సిలువయొద్ద ఉన్నారు. మగ్దలేనే మరియ అక్కడ ఉన్నది. యేసు, ఆయన పునరుత్థానము తర్వాత, మొదట మగ్దలేనే మరియకు కనబడ్డాడు, ఆమెనుండే యేసు ఏడు దయ్యములను వెళ్ళగొట్టాడు (మార్కు 16:9; లూకా 8:2) అక్కడ మరొక మూడవ మరియ ఉంది, ఆమే చిన్న యాకోబు మరియు యోసే అను వారి తల్లి (మార్కు 15:40). సలోమేయు, యాకోబు మరియు యోహానుల తల్లి, యోహన్నయు కూడా అక్కడ ఉన్నారు (లూకా 24:10). గలిలయనుండి వచ్చిన స్త్రీలు (మత్తయి 27:55; మార్కు 15:40, 41; లూకా 23:49, 55) అక్కడ ఉన్నారు మరియు సిలువకు దగ్గరగా నిలుచొని ఉన్నారు. స్త్రీలు సిలువ యొద్ద చివరివారు మరియు సమాధి యొద్ద మొదటివారు. మంచి స్త్రీల కొరకు దేవుని స్తుతించుడి!

*సిలువమీద ఉన్న దొంగ.* చదువుము లూకా 23:39–43. ఈ దొంగ మనలను ఎక్కువగా ఆకర్షిస్తున్నాడు. ఈ దొంగలాగ మనమేలాగు ఆలోచించగలమో మనము ఏమి ప్రదర్శించలేము. ఆలోచించుటకు మరియు అవగాహన తీసుకొనుటలో నిజాయితీగా ఉండుటకు ఇష్టపడుచున్నావా?

ఆ దొంగ రక్షింపబడ్డాడు. యేసు పాపులతో *కూడా* పాపముల *కొరకు* చనిపోయాడు. భూమి మీద ఉన్నప్పుడు, పాపములు క్షమించుటకు ఆయనకు శక్తిగలదు (మత్తయి 9:4–6; మార్కు 2:8–11; లూకా 5:22–24). ఆయన చనిపోవుచున్నాడు, కాని ఆయన చనిపోలేదు – మరియు ఆయన ఈ మనుష్యునికి రక్షణనిచ్చాడు.

కొంత మంది గట్టిగా యిలా అరచారు, "ఈ దొంగ చాలా చెడ్డవాడు, చాలా దిగజారిపోయాడు, చాలా ఆలస్యము మరియు చాలా దూరంగా వెళ్ళాడు." దేవుడు తన కృపను ఎలా నిర్వహించాలో మనం చెప్పకుందుము! యేసు ఎవనిని రక్షించునో మనము చెప్పకయుందుము! నశించిన పాపిని అలాగే ఉండుటకు ఎందుకు ప్రయత్నించాలి? కొంచెం ఆలోచించుము: ఈ దొంగ యొక్క జీవితములో గొప్ప రోజు అతనిని సిలువవేసిన రోజు!

"కాని అతను ఏమియు చేయలేదు," అని నీవు చెప్పవచ్చు. ఓ, కాని అతను చేసాడు! ఆ సందర్భమును కోరుకొన్నాడు. అతను ఏమి చేయగలిగాడో అది చేసాడు. యేసు ప్రభువని అతను ఒప్పుకొన్నాడు. పశ్చాత్తాపం పొందని మరొక దొంగను అతను గద్దించాడు. సిలువ మీద క్రీస్తుకు అనుకూలంగా మాట్లాడింది అతను ఒక్క వ్యక్తి మాత్రమే.

"అతను బాప్తిస్మాము లేకుండా రక్షింపబడ్డాడని" నీవు చెప్పుదువు. ఉండవచ్చు మరియు లేకుండవచ్చు. పరిస్థితులు అతను బాప్తిస్మము పొంది యుండవచ్చునని సూచిస్తున్నాయి. యోహాను బాప్తిస్మమునకు "యూదయ వారందరు" విధేయులైనారు (మత్తయి 3:4–6; మార్కు 1:4, 5). మత ప్రజలు యోహాను బాప్తిస్మమును నిరాకరించారు (లూకా 7:29, 30). సుంకరులు మరియు వేశ్యలు యోహాను బాప్తిస్మమును అంగీకరించారు. యేసు మరియు అతని అపొస్తలులు, తర్వాత,

యోహాను కంటే ఎక్కువ మందికి బాప్తిస్మమిచ్చుచుండిరి (యోహాను 4:1, 2). బహుశ, బాప్తిస్మము పొందనటువంటి ఒక దొంగమీద నీ ఆత్మను పందెములో పెట్టుకోవద్దు. బయలు పరచబడిన వాటితో సమ్మతించని ఊహనుండి ఒక నిత్య నిర్ణయాన్ని ఎప్పుడూ చేయవద్దు.

ఆ దొంగ మోషే ధర్మశాస్త్రము క్రింద చనిపోయాడు, కాని మనము క్రీస్తు యొక్క నియమము క్రింద జీవించుచున్నాము (గలతీయులకు 6:2). ఆ దొంగ చనిపోయినప్పుడు, యేసు మరణమునుండి లేపబడియుండలేదు; ఆయన గొప్ప ఆజ్ఞను యిచ్చియుండలేదు (మత్తయి 28:18–20; మార్కు 16:15, 16). ఆ సమయమందు పరిశుద్ధాత్మ రాలేదు; క్రైస్తవులగుటకు ప్రజలు బాప్తిస్మము పొందాలని ఆజ్ఞాపించబడలేదు. సంఘము స్థాపించబడలేదు (అది పెంతెకొస్తు దినమున జరిగినది; అపొస్తలుల కార్యములు 2 చూడు). దొంగవలె ఈ నాడు ఎవరు రక్షణ పొందలేరు!

తీవ్రముగా అణచివేయునటువంటి మరియు భరించలేనంత బాధను కలిగించే నొప్పి క్రింద, దొంగ మంచి ఆలోచన చేసాడు. దేవ దూషణ చేసినందుకు మరొక దొంగను గద్దించాడు. ఆయన వారి దోషములను ఒప్పుకొన్నాడు. యేసు పక్షమున వాదించాడు. అతడు, "పరలోక రాజ్య భాషలను" ఉపయోగించాడు. కొంతవరకు, అతడు పునరుత్థానమును గూర్చిన క్షణిక దృష్టినిచ్చాడు. దొంగ మరియు యేసు ఇద్దరూ చని పోవుచున్నారు. ఒక గొప్ప ఆశ్చర్య కార్యము మాత్రమే లేదా ఒక పునరుత్థానము అతనికి భవిష్యత్తు నిరీక్షణను అందించదు. మరొక దొంగ చేసినట్లు నైపుణ్యముతో పనిచేయుటకు ప్రయత్నించలేదు. అతని యొక్క నిస్సహాయతలో, అతను తనకు తానుగా "కృపాసనం" ఎదుట విసరివేసుకొన్నాడు. ఇది "మరణపు పడక మీద రక్షణ" మార్గమును అధికృతం చేయుట లేదు. దొంగ యేసునందు తన విశ్వాసమును ఒప్పుకొన్నాడు, మరియు నరకమునకు పాత్రుడైనవానికి పరలోకం లభించింది. సిలువ మనవైపు అరచినట్టుగా, దొంగ వైపు అరచినది: "జీవితము ఫలితము లేనిదికాదు … ఓడి పోవడము మరణము కలిగించునట్టిది కాదు … మరణమే ముగింపు కాదు!"

*సమూహములు.* విరూపిలు ప్రక్కన నడుచుచు, గమనించుచు మరియు సిలువ వేయబడిన వారిని చూచి హేళన చేయుచున్నారు (మత్తయి 26:65–68; 27:47–49; మార్కు 14:65; 15:29–36). సిలువ మానవునిలోని క్రూరత్వమును వెలకి తీసినది. ప్రేక్షకులకు ఇది ఒక ఆట – ఒక వికారమైన, రక్తంచిందే ఆట. ప్రయోగములు ఉత్సాహపరుస్తున్నవి: "క్రిందికి దిగు …"; "దూరంగా ఉండు …"; "వెలతక్కువైన చేదు ద్రాక్షారసం అతనికి ఇవ్వండి …"; "ఏలీయా వచ్చునేమో!" ఎలాంటి ఒక చిత్రము! ఈ రోజు ప్రపంచము వ్యతిరేకులుచేత నిండియున్నది. అవసరము కలిగినప్పుడు ఆ వ్యతిరేకులు ఎక్కడ ఉన్నారు? "వాని రక్తము మా మీదను మా పిల్లల మీదనుండును గాక" అని ఆ గుంపు అరచారు (మత్తయి 27:25). వారు కలిగియున్న నిశ్చయతకు ఎంతటి భయంకరమైన విలువ చెల్లించవలసి వచ్చింది!

*శత్రువులు.* గర్వముతో వారు యిలా చెప్పారు, "మేము దానిని గూర్చి జాగ్రత్త తీసుకొన్నాము!" ఎలాగైతేనేమి, ఆదివారము వచ్చింది. పట్టుకొనుటకు వారి సొంత

ప్లాను సిద్ధం చేసుకొన్నారు. పునరుత్థానము తర్వాత, క్రైస్తవ్యము తుఫానులాగ ప్రపంచమంతటా వ్యాపించింది. బైబిలు పరమైన యూదామతం ముగించబడినది. యెరూషలేము క్రి.శ. 70లో ధ్వంసం చేయబడింది. విషయము ఏమిటి? క్లుప్తముగా ఇది: దేవుని వ్యతిరేఖముగా ఎవరు పోరాడలేరు మరియు గెలవలేరు.

*రోమా సైనికులు.* సైనికులు యేసునకు రాజు వస్త్రములు ధరించారు మరియు అప్పుడు అపహాసించే సంబరం చేసుకొన్నారు (మత్తయి 20:17-19; 27:27-31; మార్కు 10:32-34; 15:16-20; లూకా 18:31-34; 23:11; యోహాను 19:1-5). యేసు చాలా తీవ్రముగా కొట్ట బడ్డాడు. సైనికులు ఆయన వస్త్రములకొరకు చీట్లు వేసికొన్నారు (మత్తయి 27:35; మార్కు 15:24; యోహాను 19:23, 24). ఇది గాయమునకు అవమానము చేర్చింది. ఏలాగైనా, ఒక రోమా శతాధిపతి ఉద్దేశ పూర్వకంగా గమనిస్తున్నాడు. యేసు ప్రత్యేకంగా ఉన్నాడని చూసాడు. మనమందరము చేయవలసిన తీర్మానమును, అతడు యిలా తీర్మానించాడు, “నిజముగా, ఈయన దేవుని కుమారుడు!” (మత్తయి 27:54; చూడు మార్కు 15:39; లూకా 23:47).

*అరిమతయియ యోసేపు మరియు నీకొదేము.* అరిమతయియ యోసేపు మరియు నికొదేము ధైర్యముగా క్రీస్తు శరీరము కొరకు అడిగారు (మత్తయి 27:57-61; మార్కు 15:42-47; లూకా 23:50-56; యోహాను 19:38-42). యేసును వారు సమాధి చేసినందుకు, మనము వారిని అభినందించాలి.

ఈ ఇద్దరు మనుష్యులు చేసినట్లు చాలామంది ప్రజలు ఆలోచించుదురు. సలహావలన శక్తితో చాలామంది మాత్రమే దేవునికి సేవ చేయాలనుకొందురు. ఇద్దరు మనుష్యులు ఎంత ఎక్కువ చేయగలరో దానికంటే తక్కువగా చేసారు! వారు చనిపోయిన ఒక మనుష్యుని శరీరమును మాత్రమే కోరుకున్నారు ఆయన జీవించియున్నప్పుడు ఖచ్చితంగా వారు ఆయనయందు విశ్వాసముంచియున్నారు. యేసు మన జీవితమును అడుగుచున్నాడు; కొన్ని సమయములలో మనము ఆయన శరీరమునకు అత్తరును పూయుటకు మాత్రమే ఇష్టపడుదుము! యేసేపు మరియు నికొదేము వలన ఏమి జరిగిందో మనకు చెప్పబడలేదు. వారి కార్యములు ఆత్మ విశ్వాసముతో కూడినవి, కాని యేసును ఒప్పుకొనుటకు నిజమైన ధైర్యమును కలిగి ఉన్నాయి, యేసు ఎవరైయున్నారని తెలుపుటకు – ప్రభువు.

సజీవ నిరీక్షణ కొరకు కాక నశించిన కారణం కొరకు కొందరు ఎక్కువ ప్రయాసపడుదురు. సజీవుడైన ప్రభువునకు లోబడుటకంటె నిర్జీవమైన శరీరమును పాతిపెట్టుట సులభం.

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]క్రొత్త నిబంధనలోని పత్రికలు 21 పుస్తకాలు, అవి క్రైస్తవులకు ప్రాథమిక లేఖలు. అవి క్రైస్తవ జీవితానికి అమూల్యమైన పాఠములను కలిగియున్నాయి.